ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 077 శుక్రవారం 02-10-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే..

డి.ఎల్.ఎస్.ఎ సెక్రటరీ పూజిత,

సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ డాక్టర్ అనిత రెడ్డి

సాయి.... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం పురస్క రించుకుని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అధారిటీ ఆధ్వర్యంలో వృద్ధుల పోషణ, రక్షణ చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వ హించడం జరిగింది ఇందులో భాగంగా కే. యు పక్కన గల వృద్ధ ఆశ్రమాన్ని, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అధారిటీ సెక్రటరీ నేరెళ్ళ వెంకట హైమ పూజిత మరియు సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్, అనురాగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి సందర్శించారు వృద్ధులను ఆత్మీయంగా పలకరించారు అనంతరం ,వృద్ధుల చట్టం మరియు ట్రిబ్యునల్ కోర్టు పై అవగాహన కార్యక్రమం నిర్వహించగా జడ్జి నేరెళ్ళ వెంకట హైమ పూజిత మరియు డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా జడ్జి నేరెళ్ళ వెంకట హైమ పూజిత మరియు డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదేనని, వయోవృద్ధులకు వరం ట్రిబ్యునల్ బెంచ్ అని వయోవృద్ధులకు ఏ సమస్యలు లేదా వేధింపులకు గురైనా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అధారిటీ లేదా ట్రిబ్యునల్ బెంచ్ ని సంప్రదించాలని వృద్ధాప్యము ఎవరికి శాపంగా మారకూడదని అన్నారు వయో వృద్ధులను వేదిస్తే కటిన చర్యలు తీసుకో బడతాయని అన్నారు , ప్రతికి ఉండగా పిల్లలకు పూర్తిగా ఆస్తులన్నీ పంచకూడదని తమ అవసరాలకు ఉంచు కోవాలని తదనంతరం చెందేలా విల్లు రాయాలని



అన్నారు తల్లి దండ్రుల బాధ్యత వద్దు అనుకున్న పిల్లలకు ఆస్తిని, అధికారాలను అడిగే హక్కు లేదని అన్నారు, వృద్ధులను గౌరవించడం, ప్రేమించడం మన సంస్కారానికి నిదర్శనం అన్నారు, తల్లి దండ్రులను ప్రేమించని వారు, ఇబ్బంది పెట్టే వారు ఎంతటి కోటీశ్వరులైన దరిద్రులతో సమానం అని అన్నారు ఏదిఏమైనా తల్లి దండ్రుల బాధ్యత పిల్లలదేనని మరువ కూడదని అన్నారు, అనంతరం వృద్ధుల కు పండ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్ర మంలో జడ్జి పూజిత, డాక్టర్ అనితా రెడ్డి, రవి, సంస్థ నిర్వాహకులు నాగరాని నరేష్, శ్రీకాంత్ మమత వృద్ధులు తదితరులు పాల్గొన్నారు

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని మందమర్రి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తనిఖీ చేశారు.మందమర్రి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్, మందమర్రి ఎస్ఐ నరేష్ మొక్కను అందజేసి స్వాగతం,పలికారు.అనంతరం పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన కమిషనర్,స్టేషన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. రిసెప్షన్ కేంద్రం సిబ్బందితో మాట్లాడి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో 5 ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, సిబ్బంది బ్యారక్‌ను పరిశుభ్రంగా ఉంచాలని, అన్ని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు.

స్టేషన్ రైటర్, సీసీటీ ఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి వ్యక్తిగత, శాఖాపరమైన అంశాలతో పాటు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా నమోదవుతున్న నేరాలు,పెండింగ్ కేసులు,దర్యాప్తు పురోగతి, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలు,నేర నియంత్రణ చర్యలు, విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ తదితర అంశాలపై స్టేషన్ ఎస్ఐను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని అన్ని విభాగాల పనితీరును సమీక్షించినట్లు తెలిపారు. రిసెప్షన్ కేంద్రం పనితీరు, పెట్రోల్ వాహనాల నిర్వహణ,పెండింగ్ కేసుల పురోగతి, వివిధ విభాగాల పనితీరు, ప్రజలకు అందిస్తున్న పోలీస్ సేవలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించినట్లు పేర్కొన్నారు. మందమర్రి సింగరేణి పారిశ్రామిక ప్రాంతం ఉండటంతో ఇక్కడ ప్రత్యేకమైన సవాళ్లు ఉన్నాయని సీపీ తెలిపారు. ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతాల్లో జరిగే దొంగతనాలను అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారించాల పోలీస్ అధికారులకు సీపీ అంబర్ కిశోర్ ఝా సూచించారు. ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన పోలీస్ సేవలు అందించేలా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.

పెద్దల అమావాస్య.. సమస్యలు తీరే పవిత్రమైన రోజు

పూర్వికులను స్మరించుకునడానికి సిద్ధమవుతున్న ప్రజలు

ఎమ్. లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి (కూకట్ పల్లి)


పెద్దల అమావాస్య, దీనిని మహాలయ అమావాస్య లేదా పితృ మోక్ష అమావాస్య అని కూడా పిలుస్తారు, హిందూ సంప్రదాయంలో పితృదేవతలను (చనిపోయిన పూర్వీకులను) స్మరించుకుని, వారికి తర్పణాలు, పిండప్రదానాలు చేయడానికి అత్యంత పవిత్రమైన రోజు. ప్రతి ఏటా భాద్రపద మాసంలోని కృష్ణ పక్ష అమావాస్య తిథి నాడు ఈ పండుగను జరుపుకుంటారు.

2026 సంవత్సరంలో పెద్దల అమావాస్య అక్టోబర్ 10, శనివారం నాడు వచ్చింది. పితృపక్షం లేదా మహాలయ పక్షం అని పిలిచే 15 రోజులలో చివరి రోజే ఈ పెద్దల అమావాస్య. సాధారణంగా చనిపోయిన వారి తిథి తెలియని వారు, లేదా పితృపక్షంలోని మిగతా రోజుల్లో శ్రాద్ధ కర్మలు చేయలేని వారు ఈ ఒక్క రోజు తర్పణాలు ఇస్తే, వారి పితృదేవతల ఆత్మలకు శాంతి చేకూరుతుందని నమ్ముతారు. ఈ రోజు పితృ కార్యం చేయడం వల్ల 7 తరాల పితృ దోషాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం.

ఈ రోజు ఆచరించవలసిన ముఖ్యమైన విధులు:

1. పితృ తర్పణం ఉ పిండప్రదానం: ఉదయం లేదా మధ్యాహ్నం వేళల్లో నదుల తీరాల వద్ద కానీ లేదా ఇంట్లోనే దక్షిణాభిముఖంగా కూర్చుని పితృదేవతలకు నువ్వులు, నీళ్లతో తర్పణాలు వదలాలి.

2. స్వయంపాకం లేదా భోజనం దానం: బ్రాహ్మణులకు లేదా అర్హులైన పేదలకు బియ్యం, కూరగాయలు, పప్పులతో కూడిన స్వయంపాకం దానం ఇవ్వడం శ్రేయస్కరం.



3. కాకులకు, గోవులకు ఆహారం: పితృదేవతలు కాకుల రూపంలో వస్తారని నమ్ముతారు, కాబట్టి ఇంట్లో వండిన పదార్థాలను కాకులకు పెట్టాలి. అలాగే ఆవుకు గ్రాసం లేదా అరటిపండ్లు తినిపించడం పుణ్యప్రదం.

ఈ అమావాస్య ని కొందరు ప్రత్యేకంగా కొన్ని కుటుంబాలు నమ్మకంతో చేస్తూ పితృ దోషాలు తొలగిపోవాలని వారికి నైవేద్యాలు పెడుతూ మొక్కుకుంటారు. నమ్మకమే జీవితం. అలా కొన్ని సంవత్సరాలుగా ఆచరిస్తూ వచ్చిన వారు వారికి కలిగిన మంచి విషయాలు చెబుతూ ప్రత్యక్ష సాక్షులుగా మిగులుతున్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు పంతిని విద్యార్థులు..



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ నగర రంగసాయిపేటలో గల హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు ఉమ్మడి వరంగల్ జిల్లా హాకీ క్రీడా ఎంపికలు జరిగినవి. ఈ క్రీడల్లో వివిధ పాఠశాల నుండి సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు ఈ హాకీ గేమ్ 14 సంవత్సరాల మరియు 17 సంవత్సరాల బాలబాలికల విభాగాలలో జరిగాయి. ఈ పోటీల యందు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పంతినికి చెందినటువంటి విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిలో 17 సంవత్సరాల విభాగంలో లకావత్ శిరీష, సట్లభవ్యశ్రీ, దూలం లాస్య, దూలం సిరి, బుల్లె వర్ష, మరియు కొలిపాక ఆర్య వీర్, గోర్కంటి అభిరామ్, బంగారి శివ ఎంపిక కాగా 14 సంవత్సరాల విభాగంలో బుల్లె ప్రసన్న, ఉడుతల కస్తూరి, లకావత్ అనూష, మరియు మహమ్మద్ రెహాన్ ఇజ్జగిరి విశ్వతేజ ఎంపికయ్యారు వీరిని గ్రామ సర్పంచ్, గ్రామపెద్దలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి ఆనందం వ్యాయామ ఉపాధ్యాయులు కుండె కిరణ్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుడికందుల సమ్మయ్య, నిర్మల మేడం అట్ల రవీందర్, కోలా రవికుమార్‌లు విద్యార్థులను అభినందించారు

జాతీయ యోగాలో పతకాలు సాధించాలి

రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి ఎన్ సిద్ధారెడ్డి

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ లో జరగనున్న 51వ జాతీయ స్థాయి జూనియర్స్ మరియు సబ్ జూనియర్స్ యోగా ఛాంపియన్షిప్ లో తెలంగాణ క్రీడాకారులు అధిక సంఖ్యలో పతకాలు సాధించాలని రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఈనెల 3వ తేదీ నుండి 6 వరకు జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే 40 మంది సభ్యులతో కూడిన తెలంగాణ జట్టు గురువారం ఉదయం వరంగల్ రైల్వే స్టేషన్ నుండి జైపూర్ కు పయనమైంది. ఈ సందర్భంగా తెలంగాణ యోగా అసోసియేషన్ తరపున క్రీడాకారులందరికి కోచ్ మేనేజర్లకు మరియు రెఫ్రిలకు తెలంగాణ యోగా అసోసియేషన్ తరపున ట్రాక్ సూట్లను స్పాన్సర్ చేయడం జరిగిందన్నారు. టీం సభ్యులందరికీ వరంగల్ యోగ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బొలిశెట్టి కమలాకర్ పి రవీందర్ లు రిఫ్రిషెమెంట్స్ అందజేశారు ఈ సందర్భంగా క్రీడాకారులను తెలంగాణ యోగ అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అధ్యక్షులు ఎస్.ఎన్.రెడ్డి యోగ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉ



పాధ్యక్షులు జాల మనోహర్ నిజామాబాద్ కరీంనగర్ హనుమకొండ పెద్ద పల్లి రంగారెడ్డి జిల్లాల యోగ అసోసియేషన్ కార్యదర్శులు మరియు సభ్యులు సిహెచ్ గంగాధర్ గుంటి రామకృష్ణ గుగులోత్ కిషన్ నాయక్ కె రజిత పి కిరణ్ సాయినాథ్ పి సాగర్ ఆనంద కిషోర్ అభిషేక్ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులు తెలంగాణను పతకాల పట్టికలో ముందంజలో నిలపాలని వారు కోరారు

బడుగు బలహీన వర్గాల నేత బిరుదు రాజమల్లు

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

రాజకీయాలకు వన్నెతెచ్చిన మహోన్నత నాయకుడు మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు అని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు చౌరస్తా వద్ద జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి 76వ జన్మదిన వేడుకలను నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుల్తానాబాద్ నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి సర్పంచ్, ఎంపీపీ, ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా అనేక పదవులను అనుభవించి రాజకీయాలలో తనదైన ముద్రను వేశారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అనుచర గణంతోపాటు అభిమానులను సంపాదించుకున్న మహోన్నత వ్యక్తి బిరుదు రాజమల్లు అని కొనియాడారు. తాను కూడా రాజ మల్లన్నకు ప్రియ శిష్యుడినేనని, అవినీతికి తావు లేకుండా పాలనను అందించారని కొనియాడారు.. బిరుదు రాజమల్లు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం బిరుదు జయంతిని పురస్కరించుకొని నిరుపేదలకు అందిస్తున్న చీరలను మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి అందించారు. రాజమల్లు కుటుంబ సభ్యులు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మాజీ వైస్ చైర్మన్ బిరుదు సమత లు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిరుదు రాజమల్లు సతీమణి సుశీలతోపాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అనుచర గణం, వివిధ గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్ లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



బిసి రిజర్వేషన్ల పై వైసిపి గొడ్డలి పోటు

డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

ప్రత్యక్ష సాక్షి శ్రీకాళహస్తి

అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా పనిచేయడమే ఏకైక లక్ష్యంగా చేసుకొని రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి, వెనుకబడిన తరగతుల వారికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కల్పించిన బీసీ రిజర్వేషన్ లపై తన వైసిపి చేత గొడ్డలి పోటు వేయించారని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు.

బిసి రిజర్వేషన్ చారిత్రాత్మకం

అటు రాజకీయంగా, ఇటు సామాజికంగా వెనుకబాటుకు గురైన వర్గాల సర్వతోముఖ అభివృద్ధికి పాటుపడాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీ, రాష్ట్రం లోని స్థానిక సంస్థలలో బీసీ వర్గాలకు 34% రిజర్వేషన్ కల్పిస్తూ జీవో నెం. 105 మరియు 1065 లను జారీ చేయడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని కొనియాడారు. దీని వలన బీసీ వర్గాలకు రాజకీయ సాధికారత దక్కుతుందని, తద్వారా బీసీలు మోసే స్థాయి నుండి కూర్చునే స్థాయికి ఎదిగే అవకాశాలు ఉంటాయని కొనియాడారు.

బిసిల పక్షాన న్యాయ పోరాటం

బీసీ నాయకత్వాల ఎదుగుదలను అస్సలు సమర్థించని జగన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం బీసీ లకు కల్పించిన 34% రిజర్వేషన్లను చూసి ఓర్చుకోలేక రిజర్వేషన్లకు వ్యతిరేకంగా తన మనుషుల చేత కోర్టులో కేసు వేయించి, వాటిని రద్దు చేయించడం దుర్మార్గమైన చర్యగా ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ డా.జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, యస్సీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు కయ్యూరి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రం దూకుడుకు ఉంగరం చిత్తు!

56 ఓట్ల భారీ మెజార్టీతో గడిపెల్లి శ్రీనివాస్ ఘన విజయం

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని మైత్రి ఆటో యూనియన్ ఎన్నికల్లో గుర్రం గుర్తుపై పోటీ చేసిన గడిపెల్లి శ్రీనివాస్ ఘన విజయం సాధించారు. ఉత్కంఠగా సాగిన ఎన్నికల్లో ప్రత్యర్థిపై ఏకంగా 56 ఓట్ల భారీ మెజార్టీ సాధించి మరోసారి యూనియన్‌లో తన సత్తా చాటుకున్నారు. గుర్రం గుర్తు విజయం సాధించడంతో గడిపెల్లి శ్రీనివాస్ వర్గీయులు, మద్దతుదారులు, తోటి ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు. గతంలోనూ మైత్రి ఆటో యూనియన్‌కు అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన గడిపెల్లి శ్రీనివాస్ మరోసారి బరిలోకి దిగి విజయం సాధించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అన్ని పార్టీలకు అతీతంగా ఎన్నికల బరిలోకి దిగిన శ్రీనివాస్‌కు పలువురు ఆటో కార్మికులు మద్దతుగా నిలవడంతో ఆయన భారీ మెజార్టీతో విజయం సాధించారు.

ఆటో కార్మికుల నమ్మకమే నా బలం

విజయం అనంతరం గడిపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంతటి భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్క మైత్రి ఆటో యూనియన్ సభ్యుడికి, తోటి డ్రైవర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం తన ఒక్కరిదే కాదని, తనకు అండగా నిలిచిన ప్రతి ఆటో కార్మికుడి విజయమని అన్నారు.

ఎన్నికల సమయంలో తనకు అండగా నిలిచి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆటో కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



సీనియర్ల సూచనలు.. విజయానికి మార్గదర్శకాలు

తన గెలుపులో సీనియర్ డ్రైవర్ల సూచనలు, సలహాలు ఎంతో కీలకంగా నిలిచాయని గడిపెల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. తుంగల శ్రీనివాస్, బొలిశెట్టి శంకర్, పెంటరి రాజు, ఏగోలపు చిన్న సమ్మయ్య గౌడ్ అందించిన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం తనకు ఎంతో బలాన్నిచ్చిందన్నారు. సీనియర్ డ్రైవర్ల సలహాలు, తోటి డ్రైవర్ల మద్దతు, ఆటో కార్మికుల నమ్మకంతోనే 56 ఓట్ల మెజార్టీతో విజయం సాధించగలిగానని తెలిపారు. రానున్న రోజుల్లో మైత్రి ఆటో యూనియన్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు సభ్యుల సంక్షేమం కోసం సమష్టిగా పనిచేస్తానని గడిపెల్లి శ్రీనివాస్ అన్నారు. గుర్రం గుర్తుపై తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రతి ఒక్క ఆటో కార్మికుడి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల మాదిగకు.. ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలి..

ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

మాదిగ సామాజిక వర్గానికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ సీటు కేటాయించాలని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.గురువారం ఆత్మకూరు మండలంలోని నాగయ్యపల్లిలో ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి ఉన్న రెండు స్థానాల్లో కనీసం ఒక్క స్థానమైనా మాదిగలకు కేటాయిస్తారని ఆశించామని, అయితే ఆ అవకాశం రాలేదని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో గవర్నర్ కోటాలో మాదిగలకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని కోరారు.డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ విద్యావంతుడు, రాజకీయ అనుభవం కలిగిన నాయకుడు, ప్రజాసేవ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న వ్యక్తి అని తెలిపారు. తాతముత్తాతల నుంచి కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉన్న కుటుంబా నికి చెందిన రామకృష్ణ, దీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ ప్రజా సమస్యలపై పోరాడుతు న్నారని పేర్కొన్నారు. వరంగల్--ఖమ్మం--నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా డాక్టర్ రామకృష్ణకు అవకాశం వస్తుందని ఆశించా మని, కానీ అవకాశం దక్కలే దని అన్నారు.ఇప్పుడు గవర్నర్ కోటాలో ఆయనకు ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తే వరంగల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల కోసం మరింత విస్తృతంగా పనిచేస్తారని



మాదాసి సురేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.మాదిగల రాజకీయ ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ డీపీఎఫ్ జిల్లా కార్యదర్శి మాదాసి సుదర్శన్, ధర్మసమజ్ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మాదాసి ప్రభాకర్ మాదిగ, మాజీ ఉపసర్పంచి సంగి యాకయ్య, మాజీ వార్డ్ సభ్యులు మాదాసి అశోక్, బోడళ్ల సాంబయ్య,ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి డాక్టర్ సుధాకర్ ప్రజా సంఘాల నాయకులు గుండాల రాజలింగం, నాయకులు మాదాసి భిక్షపతి,మాదాసి సారయ్య,మాదాసి కట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంతి ఉద్యోగులకు ప్రమాద బీమా 30 లక్షల చెల్లించడానికి యూనియన్ బ్యాంక్ మేనేజర్ హామీ..

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

యూనియన్ బ్యాంకు ఎదుట 30 లక్షల ప్రమాద బీమా కల్పించాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ధర్నా కు సానుకూలంగా స్పందించిన యూనియన్ బ్యాంకు మేనేజర్ గురువారం రోజున మందమర్రి యూనియన్ బ్యాంక్ ఎదుట సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ లో ఖాతాలు కలిగిన 70 సంవత్సరాల లోపు పెన్షన్ దారులకు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి బరోసా గా 30 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని 2004 లో సింగరేణి కంపెనీ యూనియన్ బ్యాంక్ యాజమాన్యం తో చేసుకున్న ఒప్పందం మేరకు 30 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాల్సి ఉన్నప్పటికి కొందరు యూనియన్ బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నందున దీనికి నిరసన గా నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. యూనియన్ బ్యాంక్ ఖాత దారులకు 30 లక్షల ప్రమాద బీమా కల్పించాలని మందమర్రి బ్యాంకు మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు.

యూనియన్ బ్యాంక్ లో ఖాతాలు కలిగి ఉన్న 70 సంవత్సరాల లోపు సింగరేణి బొగ్గు పెన్షన్ దారులకు ప్రమాదవాశాత్తు మరణిస్తే ఒప్పందం మేరకు వారి కుటుంబానికి 30 లక్షల ప్రమాద బీమా చెల్లిస్తామని మేనేజర్ హామీ ఇవ్వడం పట్ల సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేస్తూ మేనేజర్ కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా మందమర్రి యూనియన్



బ్యాంక్ లో వయో వృద్ధులకు, సీనియర్ సిటిజన్లకు సెపరేట్ గా కౌంటర్ ఏర్పాటు చేయాలని వాఫ్రూమ్స్ కూడా ఏర్పాటు చేయాలని మేనేజర్ దృష్టి కి తీసుకుపోయిన వెంటనే సానుకూలంగా స్పందించడం జరిగిందని సింగరేణి పెన్షన్ దారుల తరుపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి కార్మిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, మందమర్రి ఏరియా నాయకుడు రాం రవేందర్ ఆర్ కొమురయ్య, మడవోని శంకర్,బచ్చల భీమయ్య ,సిఎచ్ నారాయణ,ఎన్ శివానందన్, పి సమయ్య, శ్రీరాంపూర్ ఏరియా నాయకులు దండు రాజమౌళి ,కేంద్ర కమిటీ నాయకుడు పోతురాజుల చంద్రయ్య, తదితరులు, పాల్గొన్నారు.

మెట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్‌కి అదనపు స్థలం కోసం తన శాయశక్తుల కృషి చేస్తా : కోరుట్ల ఎమ్మెల్యే..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్


జగిత్యాలజిల్లా మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్ కి అవసరం అయిన అదనపు స్థలం కోసం తన శాయ శక్తుల కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాహొహొకల్వకుంట్ల సంజయ్ కుమార్ అన్నారుహొహొబార్ అసోసియేషన్ సభ్యుల విన్నపం మేరకు ఆయన గురువారం కోర్టుకి అనుకుని ఉన్న ఎస్సారెస్పి భూమిని పరిశీలించారుహొహొప్రస్తుతం ఖాళీగా ఉన్న రెస్సారెస్పి భూమి కోర్టు కాంప్లెక్స్ కి అనుకూలంగా ఉన్నందున ఇట్టి భూమిని ఇరిగేషన్ శాఖ నుండి బదిలీ చేయడానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు అధికారులతో కలసి మాట్లాడతానని హామీ ఇచ్చారుహొహొఅనంతరం బార్ అసోసియేషన్ గదిలో మాట్లాడుతూ, న్యాయవాదుల సంక్షేమం కోసం అవసరం అయిన ప్రభుత్వ సహాయం కోసం కృషి చేస్తానని అన్నారుహొహొఅనంతరం ఎమ్మెల్యేని బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు న్యాయవాదులు శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్‌హొహొఉపాధ్యక్షురాలు యం. సుమలతహొహొన్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, గంద్ర ప్రవీన్ రావ్‌హొహొకట్టా నర్సాగౌడ్‌హొహొపుప్పాల లింబాద్రిహొహొఎలాముల రాంబాబుహొహొఒజ్జెల శ్రీనివాస్‌హొహొబక్కారి రమేష్‌హొహొకాజీపేట ప్రవంతి ఆకుల ప్రవీణ్‌హొహొఆకుల మానస మోరపు చిరంజీవి కడారి యుగందర్ లోకిని సుమిత్‌హొహొసామ అనిరుద్ వంగ వేణుహొహొఅంగడి పురుషోత్తం రజిత ఉన్నారు.

మరో రెండు రోజుల్లో మంథని వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు ప్రారంభం..

టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణ ప్రజలు, కూరగాయల వ్యాపారులకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్మించనున్న నూతన వెజ్ మార్కెట్ పనులను మరో రెండు రోజుల్లో ప్రారంభించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ కలిసి వెజ్ మార్కెట్ నిర్మాణ స్థలాన్ని గురువారం సందర్శించి, మున్సిపల్ శాఖ ద్వారా సాంకేతిక ఆమోదం పొందిన నిర్మాణ ప్రణాళిక (టెక్నికల్ అప్రూవల్ ప్లాన్)ను పరిశీలించారు. నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలు అధికారులు, కాంట్రాక్టర్స్ తో పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్, మాట్లాడుతూ, మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణంలో ప్రజలకు, వ్యాపారస్తులకు అన్ని విధాలా సౌకర్యవంతంగా ఉండేలా ఆధునిక వసతులతో వెజ్ మార్కెట్ నిర్మిస్తామని తెలిపారు. మార్కెట్ నిర్మాణంపై ఎలాంటి అపోహలు, వదంతులు, పుకార్లను ప్రజలు నమ్మవద్దని సూచించారు. పనులు ప్రారంభమైన అనంతరం నాణ్యతా ప్రమాణాలు



పాటిస్తూ, నిర్ణీత గడువులోగా, ఒక సంవత్సరంలోపు వెజ్ మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. అలానే మార్కెట్ వ్యాపారస్తులు ఇక్కడ పెట్టుకున్న వాళ్ళందరూ మేము చూపించిన కట్టపైకి వెళ్లవలసిందిగా. సోమవారం పనులు ప్రారంభిస్తాం కనుక సహకరించగలరని వారు అందరికీ తెలపరిచారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు మున్సిపల్ అధికారులు, మరియు మార్కెట్ నిర్మాణం పనులు చేపట్టబోతున్న కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్పత్తి ఉత్పాదకత కార్మిక సంక్షేమ వివరాలను వెల్లడించిన జిఎం ఎన్. రాధాకృష్ణ..



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఏరియా జనరల్ మేనేజర్ యన్.రాధాకృష్ణ, సెప్టెంబర్,2026 మాసానికి సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత కార్మిక సంక్షేమ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జి.ఎం యన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, గడిచిన సెప్టెంబర్ మాసంలో మందమర్రి ఏరియా 130% బొగ్గు ఉత్పత్తి సాధించడంతో పాటు 105% ఓవర్ బర్డెన్ (ఓ బి) తొలగింపు లక్ష్యాన్ని పూర్తి చేసిందని వివరించారు. అండర్ గ్రౌండ్ అంతర్గత గనులలో ఉద్యోగుల గైర్హాజరు వలన ఉత్పత్తికి కొంత విఘాతంకలుగకుండ, ఈ సమస్యను అధిగమించడానికి యూనియన్ నాయకులతో కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తున్నామని జిఎం తెలిపారు.

ఓసీ పీలలో పేలుడు పదార్థాల పరిమాణం,వాడే డిలే డెటోనేటర్ల సమయం ఆధారంగా పేలుడు తీవ్రత గ్రౌండ్ వైబ్రేషన్ నైస్ సురక్షిత పరిమితుల్లోనే ఉండేలా మైనింగ్ ఇంజనీర్లు డిజైన్ చేస్తారు.?ప్రమాదాల నివారణ ఫ్లై రాక్స్ కంట్రోల్ పేలుడు జరిపినప్పుడు రాళ్లు మట్టి ముక్కలు గాలిలోకి ఎగిరిపడకుండా ఫ్లై రాక్స్ తగిన విధంగా జాగ్రత్తలు తీసుకుంటారని

ఈ పరిధి గరిష్టంగా 300 మీటర్ల లోపే పరిమితమయ్యేలా చర్యలు ఉంటా యిని,గని కార్మికుల ప్రాణ రక్షణే ప్రథమ కర్తవ్యం ని భూగర్భ గనుల్లో సురక్షిత బ్లాస్టింగ్ విధానాలు ?భూగర్భ గనుల్లో బొగ్గు, ఖనిజాల వెలికితీత కోసం నిర్వహించే బ్లాస్టింగ్ ప్రక్రియ అత్యంత సున్నితమైనది జాగ్రత్తతో కూడుకున్నది,గనుల్లో పనిచేసే ఉద్యోగులకు, శ్రామికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అత్యున్నత భద్రతా ప్రమాణాలను సేఫ్టీ స్టాండర్డ్స్ పాటిస్తూ బ్లాస్టింగ్ సిస్టమ్‌ను రూపొందించడం జరుగుతుందని,అండర్ గ్రౌండ్ లోనూ ఓసీలలోను జరిగే బ్లాస్టింగ్ విధానాన్ని పిపిటి ప్రజెంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరించారు.

అలాగే రక్షణతో కూడిన ఉత్పత్తితోపాటు సంక్షేమ కార్యక్రమాలు కూడా సింగరేణి యాజమాన్యం ముందుంటుందని ఈ సంవత్సరానికి మహిళలకు, యువతీ యువకులకు, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషన్ కంప్యూటర్ శిక్షణ తరగతులు ఈ నెలలోప్రారంభించుకోబోతున్నాని జియం అన్నారు. ఎప్పుడు అని ఎదురుచూస్తున్న రామకృష్ణాపురం ఓసిపి అతి త్వరలో ప్రారంభించుకోబోతున్నాని ఉద్యోగులు అధికారుల సహాయ సహకారాలతో అండర్ గ్రౌండ్ గనులలో 100% ఉత్పత్తి సాధించేలా, అలాగే ప్రతి ఒక్కరూ రక్షణ సేఫ్టీ నాణ్యత క్వాలిటీ తో కూడిన ఉత్పత్తిని సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నెలా వెల్ఫేర్ ఆఫీసర్లు పర్సనల్ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కేకే ఏజెంట్ ఖాదిర్, కేకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం, బాలాజీ భగవతి జ, డీజీఎం పర్సనల్ సిహెచ్. అశోక్, డీజీఎం ఐఈడి కిరణ్ కుమార్, సీనియర్ పిఓ కార్తీక్, పాల్గొన్నారు.

ఘనంగా స్వచ్ఛ. తాహి. సేవా కార్యక్రమం..

టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

అక్టోబర్ 1. 2026. ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ దేశవ్యాప్తంగా స్వచ్ఛంద శ్రమదానం కార్యక్రమం భాగంగా కమాన్ పూర్ మండలం కల్వచర్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో గురువారం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేండ్ల శారద, వార్డు మెంబర్లు రేండ్ల కుమారస్వామి, మల్యాల పద్మ, కొయ్యడ పద్మ,పంచాయతీ కార్యదర్శి ప్రదీప్,స్కూల్ హెడ్మాస్టర్ ఆకుల శ్రీనివాస్, కారోబార్లు దొడ్డిపేట కనకయ్య, మైదం శ్రావణ్ కుమార్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



3లో

తాజాగా ట్రై చేయండి

చాణక్య అకాడమీ విద్యార్థులను ఘనంగా సన్మానించిన బండి రమేష్

అంతర్జాతీయ అబాకస్ పోటీలో శ్రీ చాణక్య అకాడమీ విద్యార్థుల ఘన విజయం

ఎమ్. లక్ష్మి – ప్రత్యక్ష సాక్షి, (కూకట్‌పల్లి)

అంతర్జాతీయ అబాకస్ పోటీలో శ్రీ చాణక్య అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయం సాధించడం ఎంతో గర్వకారణమని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అంతర్జాతీయ అబాకస్ పోటీలో విజయం సాధించిన చాణక్య అకాడమీ విద్యార్థులను బండి రమేష్ ఘనంగా సన్మానించి, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కేవలం 8 నిమిషాల్లో 200 గణిత సమస్యలను వేగంగా, ఖచ్చితంగా పూర్తి చేసి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం విద్యార్థుల ఏకాగ్రత, పట్టుదల, ప్రతిభకు నిదర్శనమని అన్నారు. చిన్న వయసులోనే ఇంతటి ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమని, విద్యార్థుల విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ట్రైనర్ల కృషి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ పోటీలో ఎ. లాలిన్ హరివంశ్ ప్రథమ బహుమతి, ఎ. శ్రీయాన్స్ మరియు ఖ. జేష్విక ఐరా ద్వితీయ బహుమతులు



సాధించారు. ట్రైనర్ చంద్రిక ఐనాపూడి మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఈ ఘన విజయాన్ని సాధించారు. విద్యార్థులు సాధించిన ఈ విజయం కూకట్‌పల్లి ప్రాంతానికి గర్వకారణమని, భవిష్యత్తులో కూడా వారు మరిన్ని విజయాలు సాధించి దేశానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని బండి రమేష్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె శివ, శ్రీనివాస్, వాజిద్ పాషా,పులి శివకుమార్ గౌడ్, రామారావు, పాల్గొని విజేతలను అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

నిఘానేత్రాలతో పోయిన పర్సును గుర్తించి బాధితుడికి అందజేసిన పోలీసులు



డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

మంచిర్యాలకు వెళ్తున్న సమయంలో గాంధారి మైసమ్మ ఆలయం సమీపంలోని హైవేపై కాసిపేటకు చెందిన బెజ్జూరి సంజయ్ సింగరేణి ఉద్యోగి తన పర్సును పోగొట్టుకున్నాడు. ఎంత వెతికినా దొరకకపోవడంతో రామకృష్ణాపూర్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే స్పందించిన హెడ్ కానిస్టేబుల్ జంగు, కానిస్టేబుల్ వెంకటేశ్ సీసీ కెమెరాల ఆధారంగా పర్సును గుర్తించి గురువారం బాధితుడికి అందజేశారు నిఘా నేత్రాలతో పర్సును గుర్తించి తిరిగి పర్సును అందజేసిన రామకృష్ణాపూర్ పోలీసులకు సంజయ్ కృతజ్ఞతలు తెలిపాడు.

నారింజ మెరుగులు



ఆరోగ్యానికి తాజా పండ్లే కాదు.. వాటి తొక్కలూ ఎంతో మేలు చేస్తాయి. ముఖ్యంగా, నారింజ తొక్కల్లో అందానికి మెరుగులద్దే సుగుణాలు ఎన్నో ఉంటాయి. చర్మ సంరక్షణలో ఎంతగానో సహకరిస్తాయి. ఇందులోని పోషకాలు.. మచ్చలు, ముడతలను తగ్గించి, చర్మాన్ని కాంతిమంతంగా మార్చడంలో అద్భుతంగా పనిచేస్తాయి. అందుకే.. నారింజ తొక్కలను ఎన్నో రకాల సౌందర్య ఉత్పత్తుల్లో వాడుతుంటారు. అయితే, ఇంట్లోనే నారింజ తొక్కలతో సహజసిద్ధమైన బ్యూటీ ప్రొడక్ట్స్‌ను తయారుచేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం నారింజ తొక్కలను నీడలో ఆరబెట్టి.. పొడి చేసుకొని గాలి చొరబడని డబ్బాలో భద్రపరచుకోవాలి. ఒక గిన్నెలో టేబుల్ స్పూన్ నారింజ తొక్కల పొడిని తీసుకోవాలి. దీనికి టమాటా రసం, పెరుగు, పాలు, ఆలివ్ ఆయిల్, తేనె.. వీటిలో దేన్నయినా టేబుల్ స్పూన్ కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ఫేస్‌ప్యాక్‌లా వేసుకొని, 20-30 నిమిషాలు అలాగే ఉంచుకోవాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేస్తే.. చర్మం కాంతిమంతంగా తయారవుతుంది. టేబుల్ స్పూన్ నారింజ తొక్కల పొడిలో చక్కెర, తేనె, ఆలివ్ ఆయిల్ ఒక్కో టీ స్పూన్ చొప్పున తీసుకోవాలి. వీటిని బాగా కలిపి.. ముఖానికి స్క్రబ్ చేసుకుంటే.. చర్మంపై ఉండే మృతకణాలు తొలగిపోతాయి. వైట్‌హెడ్స్, బ్లాక్‌హెడ్స్‌ను నివారించడంలోనూ ఈ స్క్రబ్ సమర్థంగా పనిచేస్తుంది. చర్మం మృదువుగా మారుతుంది. ఒక టేబుల్ స్పూన్ నారింజ తొక్కల పొడిలో కొద్దిగా ముల్తానీ మట్టి, చిటికెడు పసుపు, పాలు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని.. పది నిమిషాల తర్వాత కడిగేయాలి. జిడ్డు తొలగిపోయి, ముఖం నిగారిస్తుంది. ముఖంపై ట్యాన్‌ను తొలగించడంలోనూ ఈ పొడి ముందుంటుంది. ఒక టేబుల్ స్పూన్ నారింజ తొక్కల పొడిలో.. ఒక టీస్పూన్ బియ్యం పిండి, రోజ్‌వాటర్‌ను కలపాలి. దీన్ని మెత్తటి పేస్ట్‌గా చేసి.. ముఖానికి మాస్క్‌లాగా అప్లయి చేసుకోవాలి. 10 నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేసుకుంటే.. ముఖంపై ఉండే ట్యాన్ తొలగిపోతుంది.

సిగకు అద్దాల సోకు!



పట్టులా మెరిసిపోయే కురులకు ధగధగలాడే అద్దాలు తోడైతే ఆ అందం ఎంత బాగుంటుందో అంటూ ఫ్యాషనిస్టులు చేసిన ఓ ఆలోచన అమ్మాయి సిగను తళుక్కుమనేలా చేసింది! అందుకే ఇప్పుడు మిర్రర్ బన్, మిర్రర్ హెయిర్ క్లిప్, హెయిర్ పిన్‌లు మార్కెట్లో సందడి చేస్తున్నాయి.

అసలైన అద్దాలు పొదిగిన ఈ యాక్సెసరీలు రకరకాల వెరైటీల్లో రూపొందుతున్నాయి. జడ విరబోసి, అందులోని కొన్ని వెంట్రుకలను కలుపుతూ పెట్టుకునే క్లిప్పులకు అద్దాలు, దారాలతో వర్క్ చేసి వస్తున్నవి ఒక మోడల్ అయితే, తల మీద కిరీటం పెట్టినట్టు వరుసగా అద్దాలను అమర్చి చేస్తున్నవి మరో మోడల్. పూర్తి కొప్పు వేసుకునేవారి కోసం బన్ మొత్తం పూసలు, పువ్వులతో మిర్రర్ వర్క్ చేసి వచ్చే వాటితో పాటు, క్యాజువల్‌గా ఫ్యాషన్‌గా సిగను చుట్టినా ఓ అద్దపు పిన్ను పెట్టుకునే వీలుండే వాటిదాకా ఇందులో ఎన్నెన్నో వెరైటీలు తయారవుతున్నాయి. అసలే తళుకుల్ని ఇష్టపడే అమ్మాయిలు చమక్కుమనే అద్దాల యాక్సెసరీలకు తమ ఫ్యాషన్ పెట్టెలో చోటివ్వకుండా ఉంటారా!

కనుబొమలు చెప్పే రహస్యం



కనుబొమలు.. ముఖారవిందాన్ని మరో మెట్టు ఎక్కిస్తాయి. అందుకే, చాలామంది అందంగా కనిపించడానికి వీటిని పొందికగా తీర్చిదిద్దుకుంటారు. అయితే, కనుబొమలు.. ఆరోగ్య రహస్యాలనూ బయటపెడతాయని నిపుణులు అంటున్నారు. వెంట్రుకల మందం, పొడవుతో పాటు వాటి బలాన్ని బట్టి, మనిషి ఆరోగ్యాన్ని అంచనావేయొచ్చని అంటున్నారు. కనుబొమలు చాలా నెమ్మదిగా పెరుగుతాయి. కాబట్టి, అవి శరీరంలోని అంతర్లీన ఆరోగ్య సమస్యలను బహిర్గతం చేస్తాయట. వాటిలో మార్పులను జాగ్రత్తగా గమనిస్తే.. పలు సమస్యలను ముందే గుర్తించొచ్చని చెబుతున్నారు. కనుబొమలు సన్నబడటం, చిన్నగా, పెళుసుగా మారడం అనేది.. పోషకాహార లోపానికి సంకేతం కావచ్చు. ఆరోగ్యకరమైన వెంట్రుకల పెరుగుదలకు బయోటిన్, ఐరన్, జింక్, విటమిన్ డితోపాటు ప్రొటీన్ లాంటి పోషకాలు ఎంతో అవసరం. ఇవి లేకపోతే.. వెంట్రుకలు బలహీనపడటం, రాలిపోవడం లాంటి సమస్యలు ఎదురవుతాయి. పోషకాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం ద్వారా.. వెంట్రుకలు తిరిగి ఆరోగ్యంగా పెరగడానికి అవకాశం ఉంటుంది. హైపర్ థైరాయిడిజం ఉన్నట్లయితే.. వెంట్రుకలు పెళుసుగా మారి, ఇట్టే రాలిపోతుంటాయి. ఈ విషయాన్ని జర్నల్ ఆఫ్ క్లినికల్ అండ్ ట్రాన్స్‌లేషన్ ఎండోక్రినాలజీలో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది. నియంత్రించలేని హైపోథైరాయిడిజం.. గణనీయమైన వెంట్రుకల నష్టానికి కారణమవుతుందని తేల్చింది. థైరాయిడ్‌కు సరైన చికిత్సతో హార్మోన్ల సమతుల్యతను పునరుద్ధరించొచ్చు. ఫలితంగా కనుబొమలు కూడా మళ్లీ పెరిగే అవకాశం ఉంటుంది. మెనోపాజ్ సమయంలో హార్మోన్లలో వచ్చే మార్పులు.. కనుబొమల సాంద్రత, పెరుగుదలపై ప్రభావం చూపుతాయి.అలసట, బరువులో హెచ్చుతగ్గులు, మానసిక స్థితిలో మార్పులు సంభవిస్తాయి. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే.. థైరాయిడ్, హార్మోన్ల సమస్యలపై వైద్యులను సంప్రదించడం మంచిది. కనుబొమలు రాలుతున్నాయంటే.. దీర్ఘకాలిక ఒత్తిడి, ఆటో ఇమ్యూన్ పరిస్థితులు కావొచ్చు. 'అలోపేసియా అరేటా' అనే ఆటో ఇమ్యూన్ డిసీజ్.. వెంట్రుకల కుదుళ్లపై దాడి చేస్తుంది. ఫలితంగా వెంట్రుకలు రాలిపోతాయి. ఆటో ఇమ్యూన్ వ్యాధులు, హార్మోన్ల సమస్యలు.. వెంట్రుకలు, కనుబొమలపై ప్రభావం చూపుతాయని జర్నల్ ఆఫ్ డెర్మటాలజీ అండ్ క్లినికల్ రీసెర్చ్‌లో ప్రచురితమైన ఓ సమీక్ష వెల్లడించింది.

తాజాగా ట్రై చేయండి



చాలా మంది బిజీ లైఫ్‌లో పడిపోయి ఏ రోజుకారోజు తినాల్సిన తాజా కూరగాయలు, పండ్లను వారానికి సరిపడా తీసుకొచ్చి ఫ్రిజ్‌లో నిల్వచేసుకుంటున్నారు. ఎంత ఫ్రిజ్‌లో స్టోర్ చేసినా వారం తిరిగేసరికి అవి తాజాదనం కోల్పోతాయి.

కొంతమంది కూరగాయలు తీసుకురాగానే అన్నింటినీ ఒకే ట్రేలో వేసి స్టోర్ చేస్తుంటారు. దీనివల్ల త్వరగా పాడైపోవడం ఖాయం. అలాకాకుండా ఎక్కువ రోజులపాటు కూరగాయలు పాడవకుండా తాజాగా ఉండాలంటే కొన్ని టిప్స్‌ను పాటిస్తే సరిపోతుంది. ఐస్ క్యూబ్ ట్రేడ్: నెలల తరబడి కూరగాయలు తాజాగా ఉండాలంటే.. వాటిని కట్ చేసి ఐస్ ట్రేలో వేసి నూనె, నీరు వేసి ఫ్రీజ్ చేయండి. వీటిని మీరు కావాలనుకున్నప్పుడు డైరెక్ట్ గా వంటల్లో వేయండి. అయితే, నూనె వేసి ఫ్రీజ్ చేసినప్పుడు వంటల్లో వేసే నూనె ఎకువగా వేయకుండా జాగ్రత్తపడాలి. దీంతో ఆయిల్ ఎకువగా ఉండకుండా రుచికరంగా ఉంటుంది. తడిపిపెట్టి: కొత్తిమీర, మెంతి, పుదీనా తదితర ఆకుకూరలు నిల్వ చేయడానికి వాటి చుట్టూ పేపర్ టవల్‌ని తడిపి చుట్టండి. లేదంటే ఓ అంగుళం నీరు ఉన్న గ్లాసులో నిలువుగా పెట్టి స్టోర్ చేయండి. దీనివల్ల అవి ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. కంటెయినర్స్‌లో: ఎక్కువ మొత్తంలో తీసుకునే ఆహారపదార్థాలు చాలా రోజులు నిల్వచేయాలంటే గాలి చొరబడని కంటెయినర్స్‌లో భద్రపరచాలి. ఎయిర్ కంటెయినర్స్‌లో బెర్రీస్, టమాటలు, పుట్టగొడుగులు, మసాలా దినుసులను స్టోర్ చేస్తే.. అవి చాలాకాలం మన్నుతాయి.


యాప్స్‌తో అపాయం



ఆధునిక సాంకేతిక అన్నిరంగాల్లోనూ ఆధిపత్యం చెలాయిస్తున్నది. ప్రతి పనిలోనూ ఏదో ఒకరకంగా ఉపయోగపడుతున్నది. ముఖ్యంగా.. పిల్లల చదువులు, వినోదంతోపాటు సామాజిక కార్యకలాపాల్లోనూ 'స్మార్ట్ గ్యాడ్జెట్స్'పైనే ఆధారపడాల్సి వస్తున్నది. అదే సమయంలో.. ఈ డిజిటల్ విప్లవం పిల్లల సైబర్ భద్రతను ప్రమాదంలో పడేస్తున్నది. తల్లిదండ్రుల నిర్లక్ష్యం, అవగాహనలేమి.. ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. ప్రస్తుత డిజిటల్ యుగంలో పాఠశాలల్లోని పిల్లలకు అనేక యాప్‌లు అనివార్యమయ్యాయి. కానీ, అనుమతులను సరిగ్గా నిర్వహించకుంటే.. అవి వారి గోప్యతకు భంగం కలిగించడంతోపాటు భద్రతాపరమైన చిక్కులు తెస్తాయి. అనవసరమైన అనుమతులు డేటా ట్రాకింగ్, లక్ష్య ప్రకటనల కోసం ఉపయోగించే అవకాశం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో అవి వ్యక్తిగత సమాచార దుర్వినియోగానికీ దారితీయవచ్చని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది మనదేశంలో పిల్లలపై సైబర్ నేరాలలో 32 శాతం పెరుగుదల కనిపించిందని ఓ అధ్యయనంలో తేలింది కూడా. ఇందుకు ప్రధాన కారణం.. మొబైల్ యాప్‌లలో తెలియకుండా ఇచ్చే అనుమతులేనని అధ్యయనకారులు చెప్పుకొచ్చారు. కాబట్టి, పిల్లలు యాప్‌లను ఉపయోగించడానికి ముందు.. తల్లిదండ్రులు వాటిని సమీక్షించడం చాలా ముఖ్యమని అంటున్నారు. ఇందుకు సంబంధించి పలు సూచనలు అందిస్తున్నారు.

పిల్లల ట్యాబ్, ల్యాప్‌టాప్‌లోని యాప్స్‌లపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పకుండా ఉండాలి. ప్రముఖ డెవలపర్ సంస్థలు రూపొందించిన యాప్స్‌ను ఎంచుకోవాలి.లొకేషన్, కెమెరా, మైక్రోఫోన్, మీడియా ఫైల్స్ లాంటి సున్నితమైన విషయాల్లో యాక్సెస్ ఇవ్వకూడదు. అవసరమైతే తప్ప లొకేషన్ షేరింగ్‌ను ఎల్లప్పుడూ నిలిపివేయాలి. స్పష్టమైన కారణం లేకపోతే ఫొటోలు, వీడియో ఫైల్స్‌కు యాక్సెస్ ఇవ్వకపోవడమే మంచిది. ఆన్‌లైన్ భద్రతకు సంబంధించిన విషయాలపై పిల్లలతో చర్చించాలి. తద్వారా పిల్లలు అనుమానాస్పద సందేశాన్ని గుర్తించగలరు. వారి వ్యక్తిగత సమాచారాన్ని దాచిపెట్టడంపై అవగాహనతో ఉంటారు. వ్యక్తిగత సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాల గురించి పిల్లలకు బోధించాలి. చివరగా.. ఇప్పుడున్న పరిస్థితుల్లో పిల్లల్ని డిజిటల్ సాధనాలకు దూరం చేయడం దాదాపు అసాధ్యమే! కాబట్టి, వారు సాంకేతికతను సురక్షితంగా, తెలివిగా ఉపయోగిస్తున్నారని నిర్ధారించుకోవడం ముఖ్యం. ఇందుకోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉన్నది.

గ్లూకోజ్‌పై వర్కవుట్ చేద్దాం



రక్తంలోని చక్కెరల స్థాయి ప్రతిరోజూ తగ్గుతూ, పెరుగుతూ ఉంటుంది. ఏవైనా ఆరోగ్య సమస్యలు, ఇన్సులిన్ నిరోధకత, డయాబెటిస్ ఉంటే రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణ అదుపు తప్పుతుంది. ఇది ఇతర ఇబ్బందులకు దారితీస్తుంది. ఇలాంటి అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నవాళ్లు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించుకునేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మెరుగైన ఫలితాలుంటాయి. ముఖ్యంగా భోజనం తర్వాత రక్తంలోకి గ్లూకోజ్ చేరుతుంది. ఈ గ్లూకోజ్ అధిక స్థాయిలో ఉండకుండా.. తిన్న తర్వాత రెండు నుంచి అయిదు నిమిషాలపాటు నడవడం అలవాటు చేసుకోవాలి. ఇలా ఎన్నిసార్లు తింటే అన్నిసార్లు నడవడం వల్ల అప్పటికే రక్తంలో ఉన్న కొంత గ్లూకోజ్ ఖర్చయిపోతుంది. కాబట్టి రక్తంలో అసాధారణ స్థాయిలో గ్లూకోజ్ చేరదు. ఇది ఆరోగ్య సమస్యలు ఉన్నవాళ్లే కాదు ఆరోగ్యవంతులు కూడా పాటించాల్సిన నియమం. ఇక డయాబెటిస్, బ్లడ్‌షుగర్ అధికంగా ఉండేవాళ్లు వ్యాయామాలు కచ్చితంగా చేయాల్సిందే. వ్యాయమానికి, రక్తంలో చక్కెర స్థాయి, ఇన్సులిన్స్ నిరోధకతకు ఉన్న సంబంధాన్ని తెలుసుకునేందుకు అధ్యయనం చేసిన పరిశోధకులు ఒక ఆసక్తికరమైన మార్పుని గుర్తించారు. ఉదయం వ్యాయామం చేసినవాళ్లలో కంటే మధ్యాహ్నం, సాయంత్రం వ్యాయామం చేసినవాళ్లలో ఇన్సులిన్ రెసిస్టెంట్ సమస్య తగ్గినట్టుగా గుర్తించారు. ఉదయం చేసిన వ్యాయామం వల్ల ప్రయోజనాలు ఉంటాయి. కానీ మధ్యాహ్నం, సాయంత్రం చేసేవి మరింత ప్రభావం చూపుతాయి. ఇలా రక్తంలో చక్కెర నియంత్రణ కోసం సాధారణ వ్యాయామాలు ఎంచుకున్నవాళ్లు వారంలో 150 నుంచి 300 నిమిషాలు వ్యాయామం చేయాలని, కష్టతరమైన వర్కవుట్స్ చేసేవాళ్లు వారంలో 75 నుంచి 150 నిమిషాలు వ్యాయామం చేయడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగైన స్థితిలో ఉంచుకోవచ్చని పరిశోధకులు సూచిస్తున్నారు.

సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే తొలగించాలి..

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

భారత ప్రధాన ఎన్నికల కమిష నర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే తొలగించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్య దర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ పై సీఈసీ జ్ఞానేష్ కుమార్ వైఖరిని నిరసిస్తూ,అక్రమంగా తొలగిం చిన ఓట్లను పునరుద్ధరించా లని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో గురువారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్ర మానికి సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సిపిఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ ధర్నాలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా వ్యవ హరిస్తూ,అర్హులైన సామాన్యు ల, పేదల ఓట్లను అక్రమంగా తొలగిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే పదవి నుండి బర్తరఫ్ చేయా లని డిమాండ్ చేశారు.

తొలగిం చిన ప్రతి ఒక్క ఓటును వెంటనే పునరుద్ధరించాలని, అలాగే వివాదాస్పదంగా మారిన ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల హక్కుల పరిరక్షణ కోసం వామపక్షాలు నిరంతరం పోరాడుతాయని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించి ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడు తున్నదని అన్నారు.



దొడ్డి దారిన సీఈసీ ని ఉపయో గించుకునే మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేసే వరకు వామపక్షాలు దేశవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తాయని హెచ్చరిం చారు. కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శిలు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు అశోక్ స్టాలిన్, ఎదునూరి వెంకట్రాజం,కొట్టెపాక రవి, బత్తిని సదానందం, మాలోతు శంకర్, సిపిఎం జిల్లా నాయ కులు సారంపల్లి వాసు దేవ రెడ్డి, ఎం. చుక్కయ్య, బొట్ల చక్రపాణి, టి.ఉప్పలయ్య, గొడుగు వెంకట్, ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్వచ్ఛంద రక్తదానం ప్రాణ దానంతో సమానం..

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ అప్పయ్య

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించు కొని గురువారం హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి రక్తనిధి కేంద్రం ఆధ్వర్యంలో రక్తదానంపై అవగాహన ర్యాలీ, స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు.ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ప్రాంగణం లోని పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం వద్ద ప్రారంభమైన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జెండా ఊపి ప్రారంభించారు. కుమార్‌పల్లి మీదుగా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా స్వచ్ఛంద రక్తదాన ఆవశ్యక తను వివరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ, రక్తదానం చేయడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయంలో ఉన్నవారికి సకాలంలో రక్తం అందించి వారి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్క రూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, ఇది ఒక గొప్ప మానవతా సేవ అని పేర్కొ న్నారు. 18 సశీ.ల నుండి 60 సశీ.ల వయస్సు గల వారు రక్త దానం చేయాలి. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అధికారులు స్వచ్ఛంద రక్తదాన ప్రతిజ్ఞ చేశారు. ఆ తర్వాత ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించగా 15 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ



కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మదన్ మోహన్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంజుల, రక్తనిధి కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిఖిల, పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ అనిల్, మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సీహెచ్ఓ ప్రేమలత, డెమోలు సువార్త, ఎల్లయ్య, రవీందర్, ఎంపీహెచ్ఈఓ విప్లవ్ కుమార్, ల్యాబొరేటరీ టెక్నీషియన్లు శ్రీనివాసరావు, జ్యోతి, పీహెచ్ఎన్ రామేశ్వరి, సూపర్‌వైజర్ బబ్లీ సమ్మ, హెల్త్ అసిస్టెంట్లు రాజేష్, సత్యనారా యణ, శ్రీనివాస్, కమలాకర్, కేసి కుమార్, శరత్, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మార్కండేయ మందిర నిర్మాణానికి విరాళం అందించిన వడ్లకొండ వెంకట్రావు..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి, మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో గురువారం హైదరాబాదులో నివాసం ఉంటున్న మెట్ పల్లి వాస్తవ్యులు వడ్లకొండ వెంకట్రావు తండ్రి హొగంగారం అక్షరాల ఇరవై ఐదు వేల ఒక వంద పదహారు రూపాయలు 25,116 విరాళంగా ఇచ్చి శ్రీ శివ భక్త మార్కండేయ మందిర పునర్నిర్మాణంలో శాశ్వత సభ్యులుగా సభ్యత్వం తీసుకోవడం జరిగింది పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం మాట్లాడుతూ వీరికి వీరి కుటుంబ సభ్యులకు శ్రీ శివభక్త మార్కండేయ శక్తి గణపతి శ్రీ వల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిఅనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం ఉపాధ్యక్షులు సంకు ఆనంద్ సహాయ కార్యదర్శి గంగుల



ప్రసాద్ ప్రచార కార్యదర్శి గజం రవి ద్యావనపల్లి గణేష్, కార్యవర్గ సభ్యులు గురూడు హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లాన్ టెన్నిస్‌లో కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థుల సత్తా..



టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని రూరల్

పెద్దపెల్లి జిల్లా మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెన్నిస్ కోర్టులో జరుగుతున్న : జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ పెడరేషన్ లాన్ టెన్నిస్ ఆటల పోటీలలో కృష్ణవేణి హై స్కూల్, మంథని విద్యార్థులు బి.సంజయ్ రామానుజన్, స్.హన్షిత ప్రతిభ కనబరిచి గురువారం విజయం సాధించారు. అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకున్న వీరిద్దరూ రాష్ట్ర స్థాయి లాన్ టెన్నిస్ పోటీలకు ఎంపికయ్యారు.క్రీడల్లో ప్రతిభను ప్రోత్సహిస్తున్న కృష్ణవేణి హై స్కూల్‌కు ఈ విజయం మరో ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. జిల్లా స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనూ తమ ప్రతిభను నిరూపించుకోవాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది. ఈ సందర్భంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ సమ్మయ్య, కొమురోజు శ్రీనివాస్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మంథని ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావుని పరామర్శించిన ఎమ్మెల్యే కె ఆర్. నాగరాజు..



సాయి...ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ భర్త, సీనియర్ రాజకీయ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు ఇటీవల అనారోగ్యంతో హాస్పటల్‌లో చికిత్స పొందిన అనంతరం ఇంటికి చేరుకున్న ఆయనను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా వరద రాజేశ్వర్ రావు ఆరోగ్యం గురించి కుటుంబ సభ్యులను కూడా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే నాగరాజు , త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకో వాలని ఆకాంక్షించారు. ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

కాజీపేట వైఎస్ఆర్ నగర్ గుడిసె వాసులకు ప్రభుత్వం న్యాయం చేయాలి..





ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

వైఎస్ఆర్ నగర్ గుడిసెవాసు లకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని, పేదల పక్షాన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని కోరుతూ వైఎస్ఆర్ నగర్ వీకర్ సెక్షన్ అసోసియేషన్ ఆధ్వర్యం లో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రెవెన్యూ మరియు హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.వీకర్ సెక్షన్ అసోసియేషన్ అధ్యక్షులు పసనూరి మనోహర్ నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ అంకుస్ పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా మహమ్మద్ అంకుస్, పసనూరి మనోహర్ మాట్లాడుతూ.. కాజీపేట వైఎస్ఆర్ నగర్‌లో సుమారు 22 ఏళ్లుగా పేద కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని తెలిపారు. ఇక్కడ నివసిస్తున్న ప్రజలకు ప్రభుత్వమే ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, పాన్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు, ఇంటి నంబర్లు, ఓటర్ ఐడీ కార్డులు వంటి ప్రభుత్వ గుర్తింపు పత్రాలు ఇచ్చారు.సర్వే నంబర్లు 69, 70, 71, 72, 73 పరిధిలోని భూమికి సంబంధించి పేదలు ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని, గతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరుతో వైఎస్ఆర్ నగర్‌గా నామకరణం చేసి, అప్పటి కార్పొరేటర్ రావుల సదానందం నాయకత్వంలో సుమారు వెయ్యి కుటుంబాలు ఇక్కడ నివాసం ఏర్పరుచుకున్నాయని తెలిపారు.అయితే గత మూడు నెలలుగా కొందరు భూ కబ్జాదారులు ఈ భూమిపై కన్నేసి, పేదలను భయభ్రాం తులకు గురిచేస్తూ గుడిసెలను తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.

పేదల గుడిసెలను తొలగించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని వారు హెచ్చరించారు.ఇటీవల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ ప్రభుత్వ లేదా సీలింగ్ భూముల్లో ఏళ్ల తరబడి నివసిస్తున్న పేదలకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసు కుంటామని, వారికి పట్టాలు కల్పించి ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే కార్యక్రమంలో భాగంగా, స్థిర నివాస స్థలాలు లేని పేదలకు ప్రభుత్వం భూమి సమకూర్చి లేదా అవసరమైతే భూమి కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరినట్లు తెలిపారు.

ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పేదలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుం టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారని వారు తెలిపారు.గత 22 ఏళ్లుగా వైఎస్ఆర్ నగర్‌లో నివసిస్తున్న పేదలకు అదే ప్రాంతంలో గృహాలు నిర్మించి ఇవ్వాలని, వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పేదలపై ఒత్తిడి తీసుకురావడం, వారి నివాసాలను తొలగించేందుకు ప్రయత్నించడం వంటి చర్యలను భూ కబ్జాదారులు వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పేదల న్యాయమైన హక్కులకు భంగం కలిగించే ప్రయత్నాలు కొనసాగితే చట్టపరంగా, రాజ్యాంగబద్ధంగా పేదల హక్కుల కోసం ఎంత దూరమైనా పోరాటం చేసి న్యాయం సాధించుకుంటామని మహమ్మద్ అంకుస్, పసనూరి మనోహర్ స్పష్టం చేశారు.

పోతంగల్ ఉమ్మడి మండల పాత్రికేయులకు మిర్జాపూర్ సాయన్న ఘన సన్మానం..

యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయంలో గురువారం రోజున సన్మాన కార్యక్రమం నిర్వహించారు నిత్యం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ, వార్తల వెలుగులో సమాజానికి సేవ చేస్తున్న ఉమ్మడి మండల పాత్రికేయ మిత్రులను ప్రముఖ సామాజిక సేవకులు మిర్జాపూర్ సాయన్న ఘనంగా సన్మానించారు.పోతంగల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మండలంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను శాలువాలతో, పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.

ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ... "పాత్రికేయులు ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం. ఎండనక, వాననక ప్రజల గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు. అలాంటి మీ సేవలు వెలకట్టలేనివి. మీ లేఖిని ఎప్పుడూ ప్రజల పక్షాన ఉండాలి" అని అన్నారు. సన్మానం పట్ల పాత్రికేయ మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. తమను గుర్తించి



సన్మానించిన సాయన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై మరింత బాధ్యతతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ చిన్న సాయన్న, పోతంగల్ మండల ప్రెసిడెంట్ జ్యోతి పాల్, వైస్ ప్రెసిడెంట్ కాలే సాయిలు, ఎమ్మార్పీఎస్ గడ్డం సాయిలు, భీమ్ రావు , గైని గంగారం, షేక్ మనోహర్, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు..

ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

స్టేషన్ ఘనపూర్ మండలం అక్కపల్లి గూడెం నుండి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు యార కొమురెల్లి ఆధ్వర్యంలో సుమారు 20 మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం హన్మకొండ కనకదుర్గ కాలనీలోని నివాసంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీలో చేరడానికి అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులు అవుతు న్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకం పేద ప్రజలకు ఉపయోగప డుతుందని అనడానికి కాంగ్రెస్ పార్టీలోకి జరుగుతున్న చేరికలే నిదర్శనమని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసుకో



వడంతో పాటు మనందరం కలిసి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసు కుందామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొమ్మగాళ్ల పెత్రు, యార్ల మహిపాల్, చిన్నోజు జీవన్, కూసరాజు, అనుముల అనిల్, అనుముల అశోక్, బొమ్మగాళ్ల అఖిల్, బొమ్మగాళ్ల సురేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైరాగ్యం ప్రభాకర్‌కు ప్రభుత్వ పురస్కారం..



ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

అంతర్జాతీయవయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించు కొని దివ్యాంగులు వయో వృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ తెలంగాణ రాష్ట్రం నిర్వహించిన రాష్ట్ర స్థాయి అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ సభలో కరీంనగర్ జిల్లాకు చెందిన, గత 13 సంవత్సరాలుగా సాహిత్య రంగంలో విశేషమైన కృషి చేస్తూ శతాధిక గ్రంథాలను వెలువరించిన వైరాగ్యం ప్రభాకర్ సేవలను గుర్తించి ఘనంగా గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ సన్మానిం చారు. ఎస్సీ, ఎస్టీ, మైనా రిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరైన సభలో వివిధ రంగాల్లో సేవలందించిన వయో వృద్ధులను గౌరవప్రదంగా మెమెంటో శాలువా సర్టిఫికెట్ లతో సత్కరిం చారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా ఈ సత్కా రాన్ని స్వీకరించిన కరీంనగర్ జిల్లాకు చెందిన వైరాగ్యం ప్రభాకర్ ను పలువురు కవులు, సాహితీవేత్తలు అభినందించారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com